ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024
5
కర్నూలు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నరసింహయ్య స్ఫూర్తితో పోరాడాలి

- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : సనాతన ఆచారాలను అధిగమించి సమన్యాయం కోసం సమున్నత కృషి చేసిన నరసింహయ్యను ఆదర్శంగా తీసుకుని ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. సిపిఎం కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత తెలకపల్లి నరసింహయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా కర్నూలులోని లలిత కళా సమితిలో సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు అధ్యక్షతన రాజ్యాంగం - 'మతం - ప్రభుత్వ పాత్ర'అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. తొలుత నరసింహయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలకపల్లి రవి మాట్లాడుతూ అజేయమైన స్ఫూర్తికి నరసింహయ్య నిదర్శనం అన్నారు. 60నుంచి 70 మందితో ఎర్రజెండా పట్టుకుని నరసింహయ్య ముందుకు వెళ్లారని, అపహాస్యం చేసిన వాళ్లను అవహేళన చేస్తుంది అరుణ పతాకం అని రుజువు చేశారన్నారు. మతం అనేది దేశంలో క్లిష్టమైన సమస్యగా మారిందన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు, గురించి కాకుండా అయోధ్య గురించి చర్చించే పరిస్థితి ఎందుకొచ్చిందన్నారు. ప్రజల డబ్బు ప్రజలకు ఇవ్వాలని రాముడు చెప్పాడని మోడీ వ్యాఖ్యానించారని, ప్రజలడబ్బు ప్రజలకే ఇస్తే అసమానతలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. పెద్ద పూజారి చేయాల్సిన పని మోడీ చేస్తున్నారని, అవి మతతత్వ రాజకీయాలని తెలిపారు. మతసామరస్యానికి భంగం కలిగించే వాటి నుంచి బయట పడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలను చీల్చడం కోసం ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో తెలియజేసేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. మతసామరస్యాన్ని కాపాడటంలో మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను నరసింహయ్య తీర్చిదిద్దారన్నారు. కార్యకర్తల వెన్ను తట్టి నిలబడాలని చెప్పిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. మతసామరస్య ఉల్లంఘన ఈరోజు దేశంలో జరుగుతోందన్నారు. దేశాన్ని హిందూ రాజ్యాంగా తీర్చిదిద్దాలని రామాలయ నిర్మాణాన్ని ముందుకు తీసుకు వచ్చారన్నారు. హిందువుల, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక మహిళలపై, చిన్నారులపై జరిగిన దాడులు 40 ఏళ్లలో ఎప్పుడు జరగలేదు అన్నారు. రామాలయ ప్రారంభం సరైనది కాదని పీఠాధిపతులు వ్యతిరేకిస్తుంటే దాన్ని తెలుగు మీడియా చూపడం లేదన్నారు. నరసింహయ్య పెద్ద కుమారుడు చంద్రం మాట్లాడుతూ నరసింహయ్య కార్యకర్తలను కాకుండా కుటుంబానికి కూడా తీవ్ర ప్రాధాన్యత నిచ్చారన్నారు. అధ్యయనం, కృషి నరసింహయ్య లక్షణాలన్నారు. కేడరును అభివద్ధి చేయడంలో నరసింహయ్య తీవ్ర కషి చేశారన్నారు. ఆయన చూపిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్తామని పార్టీకి కూడా అండగా ఉంటామని తెలిపారు. నరసింహయ్య చిన్న కుమారుడు హరి మాట్లాడుతూ ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలో కార్యకర్తలను ఎలా నడిపించాలో నరసింహయ్య తీవ్ర కషి చేశారన్నారు. ప్రతి కార్యకర్తను తన వ్యక్తిగా భావించేవాడని అన్నారు. భార్యాభర్తలిద్దరూ కలిసి పార్టీని ముందుకు తీసుకువెళ్లారన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, కెవి నారాయణ, జి రామకష్ణ, పిఎస్ రాధాకష్ణ, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు జంధ్యాల రఘుబాబు, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్, న్యూ సిటీ కార్యదర్శి రాముడు పాల్గొన్నారు.

నరసింహయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న తెలకపల్లి రవి , నిర్మల,గౌస్‌దేశాయి, చంద్రం, హరి తదితరులు

అలరించిన అభ్యుదయ గీతాలు : ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు ఎంపి బసవరాజు, ఇ. రాజు బృందం టి. నరసింహయ్య ఐదవ వర్ధంతి సభలో అభ్యుదయ గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా "తూర్పు తెలవారుతుంది ప్రతిదినం కాలం గతి మారుతుంది ప్రతీ క్షణం, అమ్మ కొడుకులందరూ అన్నదమ్ములే ఆ పిల్లల నవ్వులన్నీ అమ్మ సొమ్ములే, అందమైన నందనంలో మిడతల దండువచ్చింది, ఓహో ఈ స్వాతంత్రం ఆహాకారాల మయంఅన్యాయాల అక్రమాల సమ్మిళిత బలిపీఠం, హిందూ, ముస్లిం, క్రైస్తవుడు ఎవరైతేనే మానవుడే, జీవనగమన సమరంలో అలుపెరుగని యాత్రికుడే, మతం పేరిట మారణ హోమం నివారించగా రారండి, ఉద్యమాల తోటమాలి పేదోళ్లజాబిల్లి, మరవబోము తెలకపల్లి చెబుతున్నాం ప్రణమిల్లి అనే గేయాలను ఆలపించారు. ప్రజానాట్యమండలి సభ్యులు లోకేష్, నాగ సుంకన్న, సుబ్బరాయుడు గేయాలు ఆలపించగా సుబ్బరాయుడు, నాగ సుంకన్నలు డప్పు సహకారం అందించారు.

డప్పే ఆయుధంగా ఉద్యమం

- ఎపి డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు

ప్రజాశక్తి-పత్తికొండ

డప్పు కళాకారుల సమస్యలపే పరిష్కరించకపోతే డప్పే ఆయుధంగా ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్‌బాబు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తరి రమేష్ ఆధ్వర్యంలో పత్తికొండ, ఆస్పరి, తుగ్గలి, మద్దికేర మండలాల డప్పు కళాకారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలచాని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఎండి ఆనంద్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ మాట్లాడారు. భారతదేశ సమాజ పునరుజ్జీవనంలో అత్యంత పురాతన కళ, సాంప్రదాయ కళ డప్పు కళ అన్నారు. సమాజ జాగతికి, సమాచారం చేరవేతకు నేటికీ ఉపయోగపడుతున్న కళ డప్పు కళ, చావైనా... దేవరైనా... పండగ అయినా... ఊరేగింపైన డప్పు మోగందే అడుగు ముందుకు పడదన్నారు. అలాంటి అత్యున్నతమైన కళను వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్న దళితుల బతుకులు మాత్రం వెనకడుగులోనే ఉంటున్నాయన్నారు. దళితుల పట్ల, దళిత వృత్తుల పట్ల అణిచివేత కొనసాగుతూనే వస్తోందన్నారు. 2006లో కెవిపిఎస్‌కు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘాన్ని ఏర్పాటు చేసి ఉద్యమించిన ఫలితంగా 2013లో డప్పు కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులను, 2019లో రూ.3000లు పెన్షన్‌ను, జిఒ నెం: 108 ద్వారా డప్పు, గజ్జలు, డ్రస్సును సాధించుకున్నామన్నారు. పెన్షన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారులకు మాత్రం పెంచడం లేదన్నారు. అంబేద్కర్ జపం చేసే వైసిపి ప్రభుత్వం దళితులకు వర్తించిన దాదాపు 27 ప్రభుత్వ సంక్షేమ పథకాలను దళితులకు దూరం చేసిందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డప్పు కళాకారులకు పత్తికొండలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, ప్రభుత్వమే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. భూమిలేని డప్పు, చర్మ కళాకారులకు రెండు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని, ఇప్పటికే తీసివేసిన దళితుల అన్ని రకాల పథకాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ రామలక్ష్మికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి, మద్దికేర, తుగ్గలి, పత్తికొండ మండలాల డప్పు కళాకారులు పరశురాముడు, పెద్దయ్య, కడివెళ్ల పెద్దయ్య, నరసింహులు, ఉల్లన్న, సూర్యనారాయణ, దుడమన్న, మహానంది, వెంకటేష్, పులి, జట్కా రామాంజినేయులు, మస్తాన్, రంగస్వామి , చర్మకారులు మారెప్ప, నాగరాజు, కారప్ప పాల్గొన్నారు.

'38' ఆకారంలో కూర్చుని నిరసన

- సిడిపిఒలకు సంజాయిషీ ఇచ్చిన అంగన్వాడీలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల ఉద్యమం జగన్‌కు అంగన్వాడిల ఉద్యమంగా మారబోతున్నదని అంగన్వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.నిర్మల పేర్కొన్నారు. 38వ రోజు అంగన్‌వాడీలు 38 ఆకారంలో కూర్చున నిరసన తెలిపారు. నిర్మల మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ ఉద్యమం జగన్ ఒకవైపు రూ.లక్ష ఆరువేల మంది అంగన్వాడీలు వివిధ ప్రజాసంఘాల మరోవైపు ఉద్యమంగా మారబోతున్నదని హెచ్చరించారు. జగన్ ఇచ్చిన దుర్మార్గమైన ఎస్మా చట్ట జిఒ కాపీలను అంగన్వాడీలు దహనం చేసి నిరసన తెలిపాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు అదరక బెదరక సంజాయిసి పత్రాలు సిడిపిఒలకు అందజేశారని తెలిపారు. ఇక ఏ అంగన్వాడీ టీచర్ ఆయాలు బెదిరే సమస్య లేదని తెలిపారు. రాష్ట్రంలో 1,06000 మంది అంగన్వాడీలు చేస్తున్న సమ్మె రోజుల సంఖ్య పెరుగవచ్చేమో గాని ప్రభుత్వానికి కౌంట్ డౌన్ దినాలు ప్రారంభమయ్యాయన్నారు. సిఐటియు జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, ఎం.గోపాల్, నగర నాయకులు ఎస్.మహమ్మద్ రఫీ, ఎఐటియుసి నగర నాయకులు రామాంజనేయులు పర్యవేక్షించారు. 38 రోజులుగా చేస్తున్న అంగన్వాడీల సమ్మె ఉధృతంగా మారిందన్నారు. ఆదేవిదంగా 24 గంటల దీక్షలో పెద్దటేకూరు సెక్టార్ టీచర్లు పద్మజ, మహేశ్వరి, సరళ, సరోజమ్మ, సావిత్రి, అల్లిరాణి, సుమతి, మనోహరి, కన్నమ్మ, నాగమ్మ, అరుణ, పుష్పావతి, నిర్మల, సునీత ,స్వామి దేవి, ఆయాలు కళావతి, జ్ఞానేశ్వరి, సి.వెంకట రమణమ్మ, ఎస్తేర్, సుజాత, పుష్పవతమ్మ, జ్ఞానేశ్వరి, సారంబి, ఎల్లమ్మ, దానేశ్వరి, బిశ్రీదేవి, కె.సునీత దీక్షలో కూర్చున్నారు. సాయంత్రం మూడుగంటలకు 38వ రోజు గుర్తుగా 38వ సంఖ్య ఆకారంలో మహిళలు కూర్చొని నిరసన తెలిపారు.

38 ఆకారంలో కూర్చుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

గౌరవ వేతనం కాదు కనీస వేతనం కావాలి

పత్తికొండ : గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం కావాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ, పద్మజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండలో 38వ రోజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు, టీచర్లు ఆయాలు కలిసి ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. సిఐటియు నాయకులు గోపాల్, శ్రీరాములు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల మొండి వైఖరి వీడి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం మాకొద్దు కనీస వేతనం కావాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఐసిడిసి ప్రాజెక్టు అధికారి సావిత్రి జారీ చేసిన నోటీసులకు సమాధానాలతో ఆమెకు వినతి పత్రం అందజేశారు.

వెల్దుర్తి: ఎంపిడిఓ ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ వెల్దుర్తి ప్రాజెక్టు ఎస్ చాందిని ఆధ్వర్యంలో ఈరోజు సమ్మె ప్రారంభమైంది .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్ ఈదమ్మ , వరలక్ష్మి, సుజాత ,శిరీష, హరిత, సావిత్రి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వడ్డీ రీయింబర్స్‌మెంట్ ద్వారా
రూ.51.83 లక్షలు జమ

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం కోసం బ్యాంకుల ద్వారా రూ.35 వేలు రుణాలు పొందిన వారికి వడ్డీ రీయింబర్స్‌మెంట్ జరిగిందని అందులో జిల్లాలోని 7,039 మందికి రూ.51.83 లక్షలు జమ చేశామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గృహ నిర్మాణాల కోసం రుణాలు పొందిన లబ్ధిదారులకు వడ్డీ జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్, హౌసింగ్ పీడీ సిద్ధ లింగమూర్తి వీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.35 వేల వరకు రుణాలు ఇవ్వడం జరిగిందని, జిల్లాలో 36,873 మంది లబ్ధిదారులకు రూ.129.90 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు. అందులో సకాలంలో రుణాలు చెల్లించిన 7039 మంది లబ్ధిదారులకు వడ్డీని రాష్ట్ర ప్రభుత్వమే వడ్డీ భారాన్ని మోస్తూ సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు ఈరోజు వడ్డీ మొత్తం రూ.51.83 లక్షల రీయింబర్స్‌మెంట్ జమ చేసిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రూ.51.83 లక్షల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ నాగరాజు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్, అధికారులు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్

రాజకీయాలకు శ్రీరాముడిని వాడుకుంటున్న మోడీ

సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయం పూర్తికాకముందే శ్రీరాముడి జన్మదినమైన శ్రీరామ నవమి నాడు ప్రతిష్ఠించాల్సిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కేవలం రాజకీయంగా లబ్ధి పొందడానికి ఈనెల 22న మోడీ చేపట్టారని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి గౌస్ దేశాయ్ విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు కర్నూల్ ఉద్యమ నేత టి నరసింహయ్య ఐదవ వర్ధంతి సభ ముజఫర్ నగర్ టి.నరసింహయ్య గ్రంథాలయంలో గ్రంథాల అధ్యక్షులు కె.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. గౌస్ దేశాయ్, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా, నగర కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఓబులమ్మ, దానమ్మలు టి.నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇంకా నిర్మాణం పూర్తికాని రామాలయంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీ జిల్లా ఉద్యమ నిర్మాత టి.నరసింహయ్య జిల్లా వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని, కరువు తాండవిస్తున్న ఆ రోజుల్లో గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను ప్రభుత్వం ఇలా కూడా ఆదుకోవచ్చు అనే విధంగా ప్రభుత్వానికి తెలియజేసిన వ్యక్తి టి నరసింహయ్య అని, అలాంటి మహనీయుని ఆశయాలు పునికిపుచ్చుకున్న సభ్యులందరూ పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని, ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి భాస్కర్, ప్రజారాజ్య మండలి జిల్లా నాయకులు ఎం సి.ఆనంద్, సిపిఎం సీనియర్ నాయకులు బి.అయ్యాస్వామి, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ హుస్సేన్ వలి, నగర నాయకులు ఎస్.షంషేర్‌బాష, పార్టీ సభ్యులు చిన్న, సురేష్, హమాలి సంఘం నాయకులు బీసన్న, అయ్యాస్వాములు, రాజు, దావీదు, గ్రంథాలయ కమిటీ సభ్యులు బషీర్ మియా కుట్టు సెంటర్ సభ్యురాలు కుమారి వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడకు వెళ్లిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మద్దికేర: ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆదేశాల మేరకు విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మద్దికేర మండలం నుంచి వెళ్తున్నట్లు వైసిపి నాయకులు డి శ్రీనివాసులు , ఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక సమానత్వం అంటరానితనం స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ ఆర్‌విఎల్ వైసిపి నాయకులు కవిరెడ్డికష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్

టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి చిరస్మరణీయులు అయ్యారని ఆ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి. నాయుడు, కర్నూలు ఇన్చార్జి టిజి.భరత్ అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు టిడిపి ఎప్పటికీ ముందుంటుందని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి జిల్లా కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, బిటి నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అక్షయ బ్లడ్ బ్యాంకులో టిజి భరత్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

కల్లూరులో.... మాజీ ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా పాత కల్లూరు లోని ఊరు వాకిలిలో ఆయన చిత్రపటానికి, విగ్రహనికీ పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ,నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 33 వ వార్డ్ యువకులు గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వారిని గౌరు చరిత అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, కల్లూరు మండలం అధ్యక్షుడు డి రామాంజనేయులు,అర్బన్ నాయకులు ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. దొడ్డి పాడు

సి బెళగల్

వెల్దుర్తిలో ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

గ్రామంలో నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా, కె.రామకష్ణ రెడ్డి, ధనుంజయుడు, ఖాసీం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సి బెళగల్ : నాటికీ, నేటికీ తెలుగు రాష్ట్రాలలో వన్నె తరగని మహోన్నత్తుడు నందమూరి తారక రామారావు అని కోడుమూరు టికెట్ ఆశావహులు టీడీపీ నాయకులు బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా బెళగల్ లోని ఎన్టీఆర్ పార్కులో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తి టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ 28 వ వర్ధంతిని నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ బలరాం గౌడ్ ఆధ్వర్యంలో బొమ్మన శివశంకర్ రెడ్డి , సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, బొమ్మన రమాకాంత్ రెడ్డి, నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తుగ్గలి: ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు ను మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. తుగ్గలి లోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, పార్టీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు పూలమాలవేసి ఈ వేడుకలను ప్రారంభించారు.

సమగ్ర శిక్ష ఎపిసిని కలిసిన యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన విజయ జ్యోతిని యుటిఎఫ్ ప్రతినిధి బృందం గురువారం కలిసి అభినందనలు తెలపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి తిమ్మన్న, నాయకులు హనుమంతు, సోమన్న, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు.

సమగ్ర శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయ జ్యోతిని ఎస్‌టియు జిల్లా నేతల ప్రతినిధి బందం కలిసి అభినందనలు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్ధన్ ఇతర నాయకులు ఉన్నారు.

ఎస్ఎస్ఎ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు నవీన్‌పాటి ,రవికుమార్

టైక్వాండో క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

ఆత్మరక్షణకు తైక్వాండో అవసరం : డాక్టర్ శంకర్ శర్మ

టైక్వాండో క్రీడాకారులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

నేటి సమాజంలో బాల, బాలికలు తమ ఆత్మరక్షణకు తైక్వాండో క్రీడను తప్పకుండా నేర్చుకోవాలని, క్రీడా సాధన ప్రతి ఒక్కరికి అసరమని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. కర్నూలు పెద్ద మార్కెట్ కింగ్ పార్క్ మైదానంలో తైక్వాండో క్రీడాకారులకు గురువారం పరికరాలు కిక్కింగ్ పాడ్, హార్మ్‌గార్డ్, సిమ్ గార్డులను, హెడ్ గాడ్‌లను పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్‌శర్మ, కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడారు. తైక్వాండో క్రీడా సాధన వల్ల మానసిక సైర్థ్యం, శారీరక ధృఢత్వం అలవడుతుందని చెప్పారు. ముఖ్యంగా బాల బాలికలకు తైక్వాండో క్రీడ ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరోగ్యంగా ఉండడమే మహాభాగ్యమని, ప్రస్తుత తరుణంలో మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. తైక్వాండో క్రీడ సాధన వల్ల మంచి ఆరోగ్యాన్ని, చురుకుదనం పొందవచ్చని చెప్పారు.

21న ట్రాఫిక్ సెన్సార్ కెమెరాలుపై చర్చా వేదిక

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ట్రాఫిక్ సిగ్నల్స్- ప్రజల ఇబ్బందులపై ఫోటో ఎగ్జిబిషన్, సెన్సార్ కెమెరాలు-వాటి ద్వారా ఫైన్లపై ఈనెల 21 బిఎఎస్ కళ్యాణ మండపంలో చర్చ వేదిక నిర్వహిస్తున్నామని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ. పుల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు నగరంలో అవసరానికి మించి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి సెన్సార్ కెమెరాల ద్వారా రహస్యంగా ఫైన్‌లు వేస్తున్నారన్నారు. ఈ విషయం ఫోన్‌లకు మెసేజ్ రావడం లేదని, యాప్ ద్వారా తెలుసుకోవాలట..! నగరంలో తిరిగే 2, 3 చక్రాల వాహనాలతో పాటు కారు, స్కూల్ బస్సు ,లారీ లాంటి ఒక్కో వాహనంపై 5-15 వరకు ఫైన్‌లు ఉన్నట్లు తెలిసిందన్నారు. ఫైన్లు పడ్డ వాహనదారులు ఆర్టీవో ఆఫీస్‌లో చలానా కట్టి పోలీస్ స్టేషన్లో వాహనాలు విడిపించుకోవాలన్నారు. పిపిఎస్‌ఎస్ ఆందోళన తర్వాత వాహనాలు పట్టుకోవడం నిలిపివేసి, రాత్రి పగలు వెలిగే ట్రాఫిక్ సిగ్నల్స్ కొన్ని బంద్ చేశారన్నారు. చర్చా వేదికలో రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి. పుల్లయ్య , చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు ఐ.విజయ్ కుమార్ రెడ్డి, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె.ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది సి.నాగేంద్రనాథ్,రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.మన్సూర్ రహిమాన్ పాల్గొంటున్నారని తెలిపారు. అత్యధిక సంఖ్యలో వాహనదారులు, ఇతర సమాజ హితం కోరే వారందరు హాజరు కావాలని కోరారు.

పేదలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రతి పేదనూ లక్షాధికారిని చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఆదోనిలోని 32వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం'ను ఆ వార్డు కౌన్సిలర్ కొండారెడ్డి కీర్తన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కరోనా కష్టకాలాల్లో కూడా వివక్ష లేకుండా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, వార్డు ఇన్‌ఛార్జీ కిషోర్, వైస్ ఛైర్మన్ నరసింహులు, స్టేట్ డైరెక్టర్లు రేణుక, మంజుల, శ్రీలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు నల్లా రెడ్డి, రామలింగేశ్వర యాదవ్, బికె.లక్ష్మన్న, నారి తాయన్న, ఫయాజ్, సందీప్, అమన్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఫ్రూట్ రఫీ, చిన్న ఈరన్న, సీనా, స్టోర్ నాగరాజ్, హరి, కల్పవల్లి, డిపిఒ శ్రీనివాసులు, డిప్యూటీ ఇంజినీరు రాజు నాయక్, ట్రాన్స్ కో అధికారులు హనుమంతు నాయక్, సచివాలయ సిబ్బంది వీరాంజి, అడ్వకేట్ అర్జున్, దుర్గప్ప ఉన్నారు.

ఎస్ఎస్ ట్యాంకుకు కంచె నిర్మించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎస్ఎస్ ట్యాంకును పరిశీలిస్తున్న నాయకులు

మండలంలోని పెద్ద హరివాణం గ్రామంలో తాగునీటి కోసం నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకుకు తక్షణమే కంచె నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నాయకులు ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశులు, సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, బాష, లక్ష్మన్న మాట్లాడారు. ఎస్ఎస్ ట్యాంకు నలుగురి ప్రాణాలను బలితీసుకుందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఇద్దరు విద్యార్థులు మరణించిన సందర్భంగా ఎమ్మెల్యే కుమారుడు వై.మనోజ్ రెడ్డి, సర్పంచి, వైసిపి గ్రామ నాయకులు ఇచ్చిన మాట ప్రకారం కంచె నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. గతంలో 15 రోజులన్నారని, మరో 15 రోజులు సమయం ఇస్తామని తెలిపారు. ఈలోపు పూర్తి చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఎం స్థానిక నాయకులు రామలింగప్ప, కాలింగప్ప, రెహమాన్, దస్తగిరి బాష పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవనకొండ

డివైఎఫ్ఐ నూతన క్యాలెండర్‌ను దేవనకొండ సిఐ శ్రీనివాసులు చేతులమీదుగా డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయుడు, కుంకనూరు శ్రీనివాసులు సమక్షంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కమిటీ పూలమాలతో సిఐని సన్మానించారు. సిఐ మాట్లాడుతూ... యువత దేశభక్తితో సమాజం పట్ల ప్రేమతో సన్మార్గంలో నడవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని సూచించారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల నాయకులు నాగేంద్ర, నాగరాజు, రసూల్, ఈరప్ప పాల్గొన్నారు.

చెరువును సందర్శించాలి

- ఆదోని జిల్లా సాధన సమితి అధ్యక్షులు నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ప్రారంభించిన నెలకే కుంగిపోయిన సంతేకుడ్లూరు చెరువును సబ్ కలెక్టర్ సందర్శించాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ కోరారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు ఆపాలని, నాసిరకం పనులను గుడ్డిగా ఆమోదించిన ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నరేంద్ర యాదవ్, కుబేరస్వామి, మహ్మద్ అస్లాం, బీఎస్పీ నాయకులు శాంత కుమార్ పాల్గొన్నారు.

20న విద్యుత్ అంతరాయం

- రైతులు సహకరించాలి - ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

ఈనెల 20న కర్నూలులో విద్యుత్ అంతరాయం ఉన్నందుకు రైతుల మోటార్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, మండల రైతులు గమనించి సహకరించాలని ట్రాన్స్‌కో ఎఇ ఉలిగన్న కోరారు. గురువారం ఆయన మాట్లాడారు. 20న ఇవ్వాల్సిన విద్యుత్‌ను నేడు రైతు మోటార్లకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విషయాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు.

జీతం గోరంత.. పని భారం కొండంత...

- అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - మంత్రాలయం

అంగన్వాడీలకు గోరంత జీతమిచ్చి, కొండంత పని భారం మోపడం తగదని, పనికి తగిన వేతనం ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు విమర్శించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సమాధానంగా కరపత్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ నాగవేణికి అందజేశారు. ఈ సందర్భంగా అంజిబాబు, సిఐటియు కోసిగి మండల నాయకులు రాముడు, మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్.జయరాజు, అంగన్వాడీలు ప్రాజెక్టు అధ్యక్షులు హెబ్సిబా మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అంగన్వాడీలపై చూపుతున్న వైఖరి సరైనది కాదని పేర్కొన్నారు. అంగన్వాడీలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందని, ఆరుసార్లు చర్చలకు పిలిపించి హేళన చేయడం బాధాకరమని తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **ఆదోని**లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షల శిబిరం నుంచి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, నాయకులు వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షతన పట్టణంలోని మున్సిపల్ రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి సిడిపిఒ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా చేపట్టారు. అధికారి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఎఐటియుసి నాయకులు వీరేష్, విజయ్, ఐఎఫ్‌టియు నాయకులు ఎంకప్ప, మల్లికార్జున, మన్నెమ్మ మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు తక్షణం కృషి చేయాలని కోరారు. లేకపోతే ఎన్ని రోజులైనా సమ్మెకు సిద్ధంగా ఉంటామన్నారు. అంగన్వాడీలు మీనా కుమారి, రిజ్వానా, గీత, విమల, కరుణ, పద్మ, సోమక్క, లలిత, ఉమా, లక్ష్మీదేవి, సుజాత, సుగుణమ్మ, శాంతమ్మ, రమణమ్మ, రంగమ్మ, సువార్త, ఆంథోనమ్మ, రేణుక, శారదా, గౌసియా, గీతా, ఈరమ్మ పాల్గొన్నారు. **ఆస్పరి**లో వరి గడ్డి తింటూ అంగన్వాడీలు నిరసన చేపట్టారు. అనంతరం ఆస్పరి ప్రాజెక్ట్ సిడిపిఒ నిర్మల దేవికి వినతిపత్రం అందజేశారు. ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, మండల కార్యదర్శి రంగస్వామి, సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, ప్రమీల, పద్మ, శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, రైతుసంఘం మండల నాయకులు మల్లికార్జున, అంగన్వాడీలు పద్మ, విశ్వకుమారి, బేగం, లత, రాణి, ప్రమీల పాల్గొన్నారు. **ఆలూరు**లో మహిళ శిశుసంక్షేమ శాఖాధికారులు అంగన్వాడీలకు పంపించిన షోకాజ్ నోటీసులకు బదులుగా ఆలూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు సిడిపిఒ మద్దమ్మకు సమాధాన నోటీసులు అందజేశారు. అంతకుముందు సిఐటియు ఆధ్వర్యంలో 38వ రోజు సమ్మె శిబిరం నుంచి అంగన్వాడీలు నినాదాలతో ర్యాలీగా సిడిపిఒ కార్యాలయానికి వెళ్లి నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, అంగన్వాడీ నాయకులు జయశ్రీ, బాలరంగమ్మ, సిపిఎం నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మీ, సరస్వతి, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో సమ్మె శిబిరం నుంచి వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వం అందజేసిన షోకాజ్ నోటీసులతో నిరసన చేపట్టారు. అనంతరం సిడిపిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, నోటీసులతో ధర్నా నిర్వహించారు. ధర్నా నోటీసులకు అంగన్వాడీలు తిరిగి సమాధానం లేఖలు అందజేశారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ, అర్బన్, రూరల్ నాయకులు ఎస్.నాగలక్ష్మి, శైలజ, నీరజ, మేరీ, సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సి.గోవిందు, బి.రాముడు, ఐఎఫ్‌టియు కార్యదర్శి రాజు, అంగన్వాడీలు వరలక్ష్మి, తులసి, మహేశ్వరమ్మ, గాయత్రి, జయమ్మ, పుష్పవతి, గ్రేషమ్మ, మేరీ, తులసి, గౌసియా, మున్ని, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మంత్రాలయంలో మాట్లాడుతున్న అంజిబాబు

ఆదోనిలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

ఆస్పరిలో గడ్డి తింటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఎమ్మిగనూరులో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

నరసింహయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి- దేవనకొండ

కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత, కార్మిక, కర్షక పోరాట యోధుడు తెలకపల్లి నరసింహయ్య 5వ వర్ధంతి సందర్భంగా మండలంలోని దేవనకొండ, తెర్నేకల్ గ్రామాల్లో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గురువారం సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు యూసుఫ్, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు నాగేష్ మాట్లాడారు. అసమానతలు లేని సమాజం కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అవిశ్రాంత పోరాటం చేసిన త్యాగధనుడు నరసింహయ్య అని కొనియాడారు. నరసింహయ్య ఆశయ సాధనకు నేటి యువతరం, పార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయా గ్రామాల నాయకులు నాగేంద్ర, కుంకనూరు శ్రీనివాసులు, రాజన్న, రసూల్, బజారి, గాజుల శ్రీనివాసులు, శ్రీరాములు, లక్ష్మిరెడ్డి, బడేసాబ్, కుమార్, కాంతయ్య, ఈరప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సుందరయ్య భవన్ (తేరు బజార్)లో తెలకపల్లి నరసింహయ్య 5వ వర్ధంతి సభ నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం అధ్యక్షత వహించారు. సిపిఎం నాయకులు గోవిందు, రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, అబ్దుల్లా, కృష్ణ, రాజు, ఆంథోని, వెంకటేష్, రమేష్, సుభాన్, రాముడు, మాదన్న, చంద్ర పాల్గొన్నారు.

దేవనకొండలో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

వాల్మీకి యువగర్జనను జయప్రదం చేయండి

- టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య

ప్రజాశక్తి - కౌతాళం

ఈ నెల 20న చేపట్టే వాల్మీకి యువ గర్జనను జయప్రదం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య కోరారు. గురువారం వాల్మీకి యువగర్జన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎందరో నాయకులు, కులబాంధవులు చేస్తున్న ప్రయత్నం వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అని తెలిపారు. ఈ ఎస్టీ పునరుద్ధరణ కోసం కర్నూలులో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వాల్మీకి యువ గర్జనకు జిల్లా నలుమూలల నుంచి వాల్మీకులు కలిసి కట్టుగా వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. అంతకుముందు ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, గోవిందు పాల్గొన్నారు.

వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల నిర్ణయాన్ని విరమించుకోవాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా

ప్రజాశక్తి- దేవనకొండ

వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు, రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, రైతుసంఘం మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో దేవనకొండ క్రాస్ రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ, రైతుసంఘం మండల నాయకులు ప్రసాద్, తిక్కయ్య, బాలు, రామలింగప్ప, మహబూబ్ బాష, హరిశ్చంద్ర, రామాంజనేయులు, వీరస్వామి, రవి, మాబు, వెంకటేష్, రామాంజి పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ యోగిని అవార్డుకు ఆదోని వాసి

ప్రజాశక్తి - ఆదోని

ఇంటర్నేషన్ యోగిని అవార్డుకు ఎంపికైనట్లు ఆదోని వాసి ఎ.పద్మజారెడ్డి గురువారం తెలిపారు. ఆదోనిలో గత 30 సంవత్సరాలు యోగాను అభ్యసిస్తూ ఆసక్తి గల వారికి నేర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న ఉత్తరాఖండ్ పరమాత్మ నికేతన్ ఆశ్రమంలో చిదానంద సరస్వతి, భగవతిజీ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు వెల్లడించారు. ముఖ్యఅతిథిగా సిఎం పుష్కర్ సింగ్ దాము, ప్రముఖ స్వామిజీలు హాజరుతున్నట్లు తమకు అందిన ఆహ్వానంలో ఉందని తెలిపారు. ఆమెను పలువురు అభినందించారు.

బైండోవర్ కేసులపై ప్రత్యేక దృష్టి

- దీర్ఘకాలిక బైండోవర్ కేసులపై సమగ్ర విచారణ చేపట్టాలి
- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

బైండోవర్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని పోలీసు అధికారులతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బైండోవర్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేరస్తులు, రౌడీలు, కేడీలు, డీసీలు, సస్పెక్ట్ మంచి ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. వారితో పాటు వివిధ కేసుల్లో బైండోవర్ అయిన ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డివిజన్‌లో 32 కేసుల్లో, 295 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా బైండోవర్ కేసులలో మరణించిన వారు, ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారిపై సమగ్ర విచారణ చేపట్టి కేసులను క్లోజ్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. డీఎస్పీ శివ నారాయణ స్వామి, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

22న ఓటర్ల తుది జాబితా ప్రచురణ

ఈనెల 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. స్పెషల్ సమ్మరీ రెవిజన్ 2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆదోనిలోని సబ్ కలెక్టర్ హాలులో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... క్లెయిమ్స్, డిస్పోజల్స్ పూర్తి చేసి ఓటర్ల తుది జాబితాను ప్రచురణకు పంపుతారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఎఇ ఆర్ఒ, తహశీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్‌టిఆర్

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

'ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం' అనే నినాదంతో పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఎన్‌టి.రామారావు టిడిపిని స్థాపించారని, ఎన్‌టిఆర్ సంక్షేమ పథకాల సృష్టికర్త అని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. గురువారం ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో స్థానిక పంకజా ప్యారడైజ్ నుంచి ర్యాలీ నిర్వహించి, రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి జెండా కట్ట వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్‌టిఆర్ పాలన ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాక మైనారిటీల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మండలాల వ్యవస్థను తెచ్చి పాలనను సులభతరం చేశారని, పేదలకు రూ.2లకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాక్షస పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే టిడిపి గెలవాలని, తనకు ఒక్క సారి అవకాశం ఇస్తే సాగు, తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పూజారి గోపాలకృష్ణ స్వామి, టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, చావిడి వెంకటేష్, గోపాల్ రెడ్డి, బీసీ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బీసీ జనరల్ సెక్రటరీ వట్టేప్ప గారి నరసింహ, హండే హనుమంతు, అబ్దుల్, రాఘన్న, ఎంపిటిసి వెంకటేష్, వనికె నాగరాజు, మేకల నరసింహ, ఏబు, సాల్మన్ రాజు, చిదానంద పాల్గొన్నారు. మండలంలోని మాధవరం గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకులు మాధవరం రాఘవేంద్ర రెడ్డి స్వగృహంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువనేత రామకృష్ణారెడ్డి, మాధవరం ఎన్.రఘునాథ్ రెడ్డి, ఎన్.రాకేష్ రెడ్డి, మాలపల్లి ఆర్.లక్ష్మన్న, నందమూరి అభిమానులు, జనసేన నాయకులు వీరేష్, సుంకేశ్వరి, చిన్న లక్ష్మన్న, లక్ష్మన్న, రామలింగప్ప, రంగడు, చౌలపల్లి రామాంజి, వీరేష్, లచ్చమ్మ, ఉసేని, సీనప్ప, హనుమంతు, తిమ్మప్ప, వగరూరు నర్సప్ప, వీరారెడ్డి, ఈరన్న, తిమ్మాపురం వీరన్న, తిమ్మప్ప, చెట్నిపల్లి నగేష్, చిలకలడోణ రాముడు, సింగరాజుపల్లి ఈరన్న, పరమానందరెడ్డి, కేశవ, మంత్రాలయం వరదరాజులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసు మాజీ అధికారి, సినీ నిర్మాత జగదీష్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఆయనతోపాటు గుంటుపల్లి మత గురువు పొనకలదిన్నె గ్రామానికి గురు సయ్యద్ ఇద్రూస్ బాషా ఖాద్రీ, వారి అనుచరులు సుమారు 500 మంది పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దయాసాగర్, తురేగల్ నజీర్ అహ్మద్, రంగస్వామి గౌడ్, సుందర్ రాజు, మహబూబ్ బాషా, కొండయ్య చౌదరి పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి ఆదోని ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడారు. పేదలకు రూ.35తో పింఛను పథకం తీసుకొచ్చి పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. కర్నూలు జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు భూపాల్ చౌదరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అప్సర్ బాష, కార్యదర్శి బుద్ధారెడ్డి, నాయకులు జెబి.రంగన్న, రంగస్వామి నాయుడు, రామస్వామి, సజ్జాత్, చాంద్, కాశీ, వాల్మీకి వెంకటేష్, వీరేష్, అంజి, దుబ్బరాజు, దొడ్డనగేరి శివప్ప, నెట్టెకల్లు ఈరన్న, నరసింహులు, కృష్ణారెడ్డి, సాధికా బేగం, ఆరెకల్లు రామకృష్ణ, నాగలాపురం మల్లేష్, పెసరబండ శంకర్, మదిరే వీరేష్, యువ నాయకులు కుబేర్‌నాథ్, చాగి మల్లికార్జున రెడ్డి, సలకల కొండ ప్రతాపరెడ్డి ఉన్నారు. అలాగే ఆదోనిలోని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మురళీ, ముస్లిం నాయకులు సాధిక్ వలీ, టిడిపి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గుడిసె రామకృష్ణ, ముస్లిం, మైనారిటీ నాయకులు సైనుల్లా, అల్తాఫ్ హుస్సేన్, జిలాన్, శిరాజ్, ఏజాఫ్, రాఘవరెడ్డి, గిరి, మండిగిరి బాబురావు, నాగేంద్ర, చిరంజీవి, భరత్ కుమార్, వీరేష్ ఉన్నారు. అలాగే జనసేన ఆదోని ఇన్‌ఛార్జీ మల్లప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని నిర్మల్ థియేటర్ సమీపంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లప్ప మాట్లాడారు. టిడిపి, జనసేన పొత్తుతో అధికార పార్టీ నాయకుల గుండెల్లో గుబులు మొదలైందని తెలిపారు. **ఆస్పరి**లోని టిడిపి జెండా కట్ట దగ్గర టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటి మాజీ డైరెక్టర్ కృష్ణ, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, తిమ్మన్న మాట్లాడారు. అనంతరం ఆలూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ సాలి సాహెబ్, ఎంపిటిసి నరసప్ప, టిడిపి జిల్లా మాజీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, తోగలగలు సర్పంచి అంజినయ్యలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు అంజినయ్య, నారాయణ, సతీష్, శ్రీనివాస్, చిదానంద, తెలుగు యువత నాయకులు వీరేష్, మహేష్, మారేష్, వెంకటేష్, లక్ష్మణ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్య, రామాంజనేయులు, బడే సాహెబ్, రమేష్ నాయుడు, నాయకులు కులుమాల రాముడు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, రహంతుల్లా, శివన్న పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి స్వగృహం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ఎన్‌టిఆర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిడిపి జెండా కట్ట వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మహిళా నాయకులు నరవ శశిరేఖ, నాయకులు మల్లికార్జున, ఏసేపు, బాబురావు, దాసప్పరెడ్డి, తాయప్ప, నరసన్న, సుధాకర్, ఆదాము పాల్గొన్నారు. **దేవనకొండ**లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, మాలిక్, బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, రామారావు నాయుడు, వెలమకూరు, గుడిమిరాళ్ల సర్పంచులు భాస్కర్, శేషిరెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, టిడిపి నాయకులు మాల బండ్లయ్య, డీలర్ బండ్లయ్య, మల్లికార్జున గౌడ్, మస్తాన్, చాంద్ బాషా, రాజశేఖర్ గౌడ్, నాగేశ్వరరావు, రాజగోపాల్ గౌడ్, సుభాన్, రామాంజినేయులు పాల్గొన్నారు. **హోళగుంద** టిడిపి కార్యాలయంలో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ఆలూరు**లో టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు. ఆలూరులోని మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం శివప్రసాద్ స్వగృహంలో, మల్లికార్జున చౌదరి స్వగృహంలో వీరభద్రగౌడ్ తన కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఆదోనిలో ఎన్‌టిఆర్ విగ్రహం నివాళు లర్పిస్తున్న మీనాక్షి నాయుడు

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ఆదోనిలో నివాళులర్పిస్తున్న గుడిసె కృష్ణమ్మ, నాయకులు

దేవనకొండలో మాట్లాడుతున్న నాయకులు

గోనెగండ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలూరులో నివాళులర్పిస్తున్న మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం శివ ప్రసాద్

ఆస్పరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

యమ్.వి.ఒ.పి. నోటీసు
మహారాజశ్రీ ఏలూరు జిల్లా, ఏలూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు
యమ్.వి.ఒ.పి. నంబరు 496/22

బిట్వీన్:
మేరుగు రంగారావు **-పిటిషనర్**
మరియు
జంగా ఏసురాజు, వగైరాలు **-రెస్పాండెంట్లు**

టు:
రెస్పాండెంటు నం-2:
షేక్ హాఫీవుల్లా అనే షఫీవుల్లా, S/o. సలాం, ఇం.నం. 2-540-1, అర్బన్ కాలనీ, ఆత్మకూరు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు పిటిషన్‌ను మీపై పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేసియున్నారు. కావున మీరు **ది. 23-1-2024వ తేదీన ఉదయం 10 గంటలకు** మీరు గాని, మీ ఆర్డరు పొందినవారు గాని హాజరయి మీ వాదనలు వినిపించుకోవలెను. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షంగా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

కోర్డు ఆర్డరు తేది: 14-12-2024

యల్.డి.యల్.ఆచారి
అడ్వకేటు, ఏలూరు

యమ్.వి.ఒ.పి. నోటీసు
మహారాజశ్రీ ఏలూరు జిల్లా, ఏలూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు
యమ్.వి.ఒ.పి. నంబరు 496/22

బిట్వీన్:
మేరుగు రంగారావు **-పిటిషనర్**
మరియు
జంగా ఏసురాజు, వగైరాలు **-రెస్పాండెంట్లు**

టు:
రెస్పాండెంటు నం-1:
జంగా ఏసురాజు, S/o. వెంకటేశ్వర్లు, సింగరాజుపల్లి గ్రామం, కొత్తపల్లి మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు పిటిషన్‌ను మీపై పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేసియున్నారు. కావున మీరు **ది. 23-1-2024వ తేదీన ఉదయం 10 గంటలకు** మీరు గాని, మీ ఆర్డరు పొందినవారు గాని హాజరయి మీ వాదనలు వినిపించుకోవలెను. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షంగా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

కోర్డు ఆర్డరు తేది: 14-12-2024

యల్.డి.యల్.ఆచారి
అడ్వకేటు, ఏలూరు





మెగా చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

బెదిరింపులకు దిగితే పతనమే

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు
- 24 గంటల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
- షోకాజ్ నోటీస్‌లకు సమాధానమిచ్చిన అంగన్వాడీలు
- 38వ రోజూ నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీల చేస్తున్న పోరాటమే వారి హక్కుల విజయానికి నాంది పలుకుతుందని, అంగన్వాడీలను బెదిరించాలని చూస్తే ప్రభుత్వ పతనం తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు హెచ్చరించారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 38వ రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో నంద్యాల అర్బన్, రూరల్‌కు చెందిన అంగన్వాడీలు 24 గంటల రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మలమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.నాగరాజు మాట్లాడుతూ గత 38 రోజులుగా నిరవధికంగా చేపట్టిన సమ్మె ఫలితంగానే జీతమే పెంచబోమన్న వైసిపి ప్రభుత్వం ఈరోజు జూలై మాసానికి ఎంతో కొంత పెంచుతామని విద్యాశాఖ మంత్రిచే సిఎం ప్రకటన చేయించడమే అంగన్వాడీలు తొలి విజయం సాధించారన్నారు. కాబట్టి పట్టుదలతో ఉద్యమాన్ని ఇలాగే కొనసాగిస్తే అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన వాగ్దానాన్ని అమలులోకి తీసుకురావడం తథ్యమని, విజయం సాధించడం కష్టమేమి కాదన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 24 గంటల రిలే నిహర దీక్షలను చేపట్టారని, ఇవన్నీ వారి పట్టుదల, ఐక్యతను చాటుతోందన్నారు. దీక్షల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.లక్ష్మణ్, కెఎండి.గౌస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, నంద్యాల ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులకు సమాధానం పంపిన అంగన్వాడీలు : సమ్మెను విరమించాలని రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశుసంక్షేమ శాఖ ద్వారా పంపిన షోకాజ్ నోటీసులకు అంగన్వాడీలు సమాధానం పంపారు. జిల్లా కేంద్రంలో అంగన్వాడీలు సిడిపిఒ చంద్రకళకు ఎవరికీ వారు వ్యక్తిగతంగా నోటీసులకు సమాధాన పత్రాలు అందజేశారు. **మహానంది :** ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులకు అంగన్‌వాడీలు ఆత్మకూరు ఐసిడిఎస్ కార్యాలయంలో సమాధాన **మిగతా 6వ పేజీలో...**

నంద్యాలలో అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు

షోకాజ్ నోటీసులకు సమాధానపత్రాలను బనగానపల్లె ఐసిడిఎస్ సిడిపిఒకు అందజేస్తున్న అంగన్వాడీలు

గృహ లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్

- జిల్లాలో 10,760 మందికి రూ. 84.44 లక్షల లబ్ధి : కలెక్టర్

ప్రజాశక్తి -నంద్యాల కలెక్టరేట్

పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంతింటి కలను నిజం చేస్తూ నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద జిల్లాలో 10,760 మందికి 84.44 లక్షల రూపాయల వడ్డీ రీయింబర్స్‌మెంట్ లబ్ధిని చేకూర్చినట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద 12.77 లక్షల మందికి రూ.4,500.19 కోట్ల బ్యాంకు రుణం అందించి అందులో ఈ దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.46.90 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 37,488 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 132 కోట్ల 7 లక్షల రుణాలు అందించినట్లు తెలిపారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తమ తోటి లబ్ధిదారులకు కూడా అవగాహన కల్పించి సగంలో ఉన్న, మొదలుకాని ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. 35 వేల రూపాయలు చొప్పున అడ్వాన్స్ తీసుకోని వారు కూడా తీసుకునేలా వారికి తెలియజేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, హౌసింగ్ పిడి తదితరులు లబ్ధిదారులకు 84.44 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు.

నందికొట్కూరు వైసిపి సమన్వయకర్తగా సుధీర్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నందికొట్కూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్తను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. వైసిపి సమన్వయ కర్తల నాలుగో జాబితాను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం రాత్రి విడుదల చేశారు. అందులో నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా డాక్టర్ సుధీర్ దారాను నియమించారు. దీంతో అందరి అంచనాలు తలకిందులయ్యాయి. కొందరు లబ్బి వెంకటస్వామి పేరును, మరికొందరు వేల్పుల ఆనంద్ పేరును అంచనా వేయగా వైసీపీ అధిష్టానం సుదీర్‌ను నియోజకవర్గానికి నియమించింది. లబ్బి వెంకటస్వామి, యువజన విభాగం నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డితో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఇటీవల కలిశారు. దీంతో కొన్ని ప్రచార మాధ్యమాలలో లబ్బివెంకటస్వామి అభ్యర్థిత్వాన్ని నందికొట్కూరుకు ఖరారు చేసినట్లు ప్రకటించారు. తీరా నాలుగో జాబితాలో మరో పేరును ప్రకటించారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

- చివరి రోజు అశ్వ వాహనంపై స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం

మకర సంకరమణాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు గురువారం జరిగిన అశ్వ వాహన సేవతో ముగిశాయి. పంచాహ్నిక దీక్షతో ఈ నెల 12వ తేదీ ప్రారంభమైన ఈ ఉత్సవాలు 18న ముగిశాయి. ఏడు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలలో ప్రతిరోజు స్వామి అమ్మవార్లు ప్రత్యేక వాహన సేవలో బ్రహ్మోత్సవం నిర్వహించారు. చివరి రోజున అశ్వవాహనంపై స్వామి అమ్మవార్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత వేద మంత్రోచ్చారణల మధ్య విద్యుత్ దీపాలంకరణల మధ్య ఆలయ ప్రాంగణంలో అశ్వ వాహన సేవ, ప్రదక్షిణలను నిర్వహించి ముగించారు. ఆ తర్వాత పుష్పోత్సవం, శయనోత్సవం కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించారు.

అశ్వ వాహనంపై ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధనకు కృషి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్
- జిల్లా వ్యాప్తంగా 5వ వర్థంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి - నంద్యాల

ఉమ్మడి కర్నూలు జిలా ్ల ఉద్యమ నిర్మాత కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య 5వ వర్ధంతి సభ గురువారం నంద్యాల పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నరసింహయ్య భవన్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి టి.రమేష్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చీలికల తర్వాత జిల్లాలో తెలకపల్లి నరసింహయ్య ఒంటరిగా జిల్లా వ్యాప్తంగా తిరిగి కర్నూలు, నంద్యాల, ఆదోని, ఆత్మకూరు ప్రాంతాల్లో యువకులను సమీకరించి ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. అగ్రవర్ణాల్లో జన్మించినా అట్టడుగు పేదల అభివృద్ధికి, కుల మతాలు లేని, పేద, ధనిక తారతమ్యం లేని సమ సమాజం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారన్నారు. కార్యకర్తలను తయారు చేయడమే ఆయనకున్న ప్రత్యేక లక్షణమని అన్నారు. నేడు జిల్లాలో సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాలు విస్తరించడానికి ఆయన కృషియే ప్రధాన కారణమన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ ఎంతో నిరాడంబరంగా ఉంటూ అహర్నిశలు పార్టీ నిర్మాణం కోసం రాత్రి పగలు కృషి చేసిన మహానీయుడు నరసింహయ్య అని అన్నారు. సీనియర్ న్యాయవాది శంకరయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, నక్సల్స్ కూడా విడిపోయిన తర్వాత జిల్లాలో కొంతమంది నాయకులు ఉన్నా వారు కూడా ఉద్యమంలో పని చేయనందున నరసింహయ్య ఒక్కరే ఆటుపోట్లను తట్టుకొని ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. నరసింహయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రజల మధ్యలో చీలికలు తెచ్చే బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాడే నరసింహయ్య ఆశయానికి స్ఫూర్తిగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, జిల్లా నాయకులు కెఎండి.గౌస్, నాయకులు డి.లక్ష్మణ్, జైలాన్, మాదాల శ్రీనివాసులు, శివ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె** : పట్టణంలో సిపిఎం జిల్లా నాయకులు ఎల్లయ్య, మండల కార్యదర్శి జెవి సుబ్బయ్యల ఆధ్వర్యంలో తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత తెలకపల్లి నర్సింహయ్య అని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, **మిగతా 6వ పేజీలో...**



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా బిసి ఇందిర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిర పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలలో తిరుగులేని నాయకురాలిగా బీసీ ఇందిర పేరు తెచ్చుకున్నారని తెలిపారు. నెల రోజుల నుండి బనగానపల్లె పట్టణంలో విస్తృతంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రచారం నిర్వహిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షులు రేగటి నాగిరెడ్డి, టిడిపి మండల కార్యదర్శి ఖాదర్ భాషా, వార్డ్ మెంబర్ లాయర్ నాగేంద్ర రెడ్డి, నాయకులు యాగంటి పల్లె తపాల పెద్ద దస్తగిరి, మీరాపురం భాస్కర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ రక్తదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టిడిపి తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదాతలకు మాజీ మంత్రి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి తాలూకా యువ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు, సిరివెళ్ల మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ నాయకులు సోముల శేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ దస్తగిరి, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని క్రిష్ణగిరి, చెర్లోకొత్తూరు గ్రామాల్లో రూ. 42 లక్షలతో నిర్మించిన సిసి రోడ్స్, మంచినీటి పైపులైను, రెండు వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే టిడిపి నాయకులు రోడ్లు, అభివృద్ధి జరగడం లేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇంకా గ్రామాల్లో మిగిలిపోయిన పనులను ఎన్నికల అనంతరం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఎంపీపీ మానసవీణ, ఎంపీడీవో శివరామయ్య, పంచాయతి రాజ్ ఏఈ మహేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, సభ్యుడు రామసుబ్బారెడ్డి, క్రిష్ణగిరి సర్పంచ్ ఒంటెద్దు సుజాత, వైసిపి నాయకులు మాధవ కృష్ణారెడ్డి, ఒంటెద్దు చిన్నపురెడ్డి, ఈశ్వర్ నాయక్, జోలాపురం తిరుపాల్, ఒంటెద్దు చిన్న రామ సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, శీలా యాగంటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ముమ్మరంగా జొన్న కోతలు

- ఆశాజనకంగా దిగుబడులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలంలో తెలుగు గంగ ప్రధాన కాల్వ కింద సాగు చేసిన జొన్న పంట కోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఆరుతడి పంటలను సాగు చేశారు. రబీ సీజన్‌లో తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా వారబందీ పద్ధతిలో అధికారులు విడుదల చేసిన సాగునీటితో మండలంలోని ఎర్రగుడి దిన్నె, పేరూరు, చిలకలూరు, చందలూరు, మందలూరు, బి నాగిరెడ్డిపల్లి, మాచినేనిపల్లి, తదితర గ్రామాలలో దాదాపు 6 వేల ఎకరాలలో పైగా రైతులు మిల్క్‌వైట్ జొన్న పంటను సాగు చేశారు. ప్రస్తుతం పంట కోతలు చురుగ్గా సాగుతున్నాయి. రైతులు మిషన్ల ద్వారా, వ్యవసాయ కూలీలతో పంటలు కోత కోయిస్తున్నారు. ఎకరానికి 20 బస్తాలకు పైగా దిగుబడులు వస్తున్నాయి. ఒక్కో బస్తా రూ.3 వేలకు పైగా రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఎకరానికి పెట్టుబడులు రూ.20 వేల దాకా ఖర్చులు పోను రైతుకు దాదాపు రూ.40 వేల దాకా మిగులుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవకపోయినా తెలుగు ప్రధాన కాల్వ ద్వారా అడపాదడపా సాగునీటిని అధికారులు వదలడం ద్వారా పంటలు పండించుకున్నామని రైతులు పేర్కొన్నారు.

జొన్న పంటను ఆరబెడుతున్న రైతు

ఆర్.కృష్ణాపురం చేరుకున్న ఉత్సవ పల్లకి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : అహెూబిలేసుని ఉత్సవ పల్లకి గురువారం సాయంత్రం ఆర్.కృష్ణాపురం గ్రామం చేరుకుంది. ఉదయం బాచేపల్లె మజరా గ్రామం కొండంపల్లెలో జ్వాల నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వాములు పూజలందుకున్నారు. ఉత్సవ పల్లకి ఆర్.కృష్ణాపురం శివార్లలోకి చేరుకోగానే గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి మేల తాళాలతో స్వాగతం పలికారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్‌టిఆర్ : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి, నంద్యాల నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు తన అనుచరులతో కలిసి వేరువేరుగా ఘనంగా నివాళులర్పించారు. భూమా బ్రహ్మానందరెడ్డి తన కార్యాలయం నుండి అనుచరులతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, ఎన్ఎండి ఫరూక్‌ల ఆధ్వర్యంలో ఎవి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాదులు వెదుర్ల రామచంద్ర రావు, తాతిరెడ్డి తులసి రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టౌన్ ప్రెసిడెంట్ **మిగతా 6వ పేజీలో...**

నివాళులర్పిస్తున్న ఎన్ఎండి.ఫరూక్, మల్లెల రాజశేఖర్, ఎవి సుబ్బారెడ్డి, తాతిరెడ్డి తులసి రెడ్డి

నివాళు లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం సమీపంలో గుర్తు తెలియని 60 ఏళ్ల వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్సై తిరుపాల్ గురువారం తెలిపారు. ఇతనిని గుర్తు పట్టిన వారు నందివర్గం ఎస్సై ఫోన్ నెంబర్ 9121101098, బనగానపల్లె సీఐ 91211 01123 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

హెచ్‌ఎంలకు ట్యాబ్‌లు అందజేత

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం 315 ట్యాబ్‌లు ప్రధానోపాధ్యాయులకు ఎంఇఒ అబ్దుల్ కలాం గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన, మైనార్టీలపై పెరిగిన దాడులు

డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : దేశంలో, రాష్ట్రంలో మహిళలపై, దళితులపై, గిరిజనులపై, మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని నంద్యాల డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. గురువారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ అనుబంధ సంఘాలైన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ జిల్లా, నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న విజయవాడలో నూతన పిసిసి అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల ప్రమాణ స్వీకారోత్సవానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితులుగా నియమితులైన గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ, నంద్యాల నియోజకవర్గాల నుంచి 20 కుటుంబాలు వైసిపి, టిడిపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ మద్దిలేటి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రమణ, కరాటే బాలకృష్ణ, పిసిసి మెంబర్ ఎస్ఎండి ఫారుక్, బనగానపల్లె, నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిసిసి అధ్యక్షులు

షటిల్ ఆడుతున్న మంత్రి బుగ్గన

క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-డోన్

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందిన రాష్ట్ర అర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డోన్ పట్టణంలోని బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియంలో స్థానిక యువకులతో కలిసి గురువారం మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి సరదాగా షటిల్ ఆడారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సహం ఇస్తున్నారన్నారు. క్రీడా కారులు, రాష్ట్ర దేశస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకులను నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడు దాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, కమలాపురం సర్పంచి రేగటి అర్జున్‌రెడ్డి, డోన్ డిఎస్‌పి శ్రీనివాసు రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

సామాజిక సమతా సంకల్ప సభకు డోన్ నుంచి బస్సు

ప్రజాశక్తి-డోన్

ఈనెల 19 రాష్ట్ర కేంద్రంలో దేశంలోనే అత్యంత ఎత్తయిన డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా సామాజిక సమతా సంకల్ప సభకు డోన్‌నుంచి విజయవాడకు వెళ న్న ఆర్‌టిసి బస్సును డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్ విగ్రహమని, మన ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని చెప్పారు. అంబేద్కర్ గౌరవార్థం ఈ చారిత్రాత్మక స్మారక చిహ్నం ఆవిష్కరణకు ఈనెల 19న మాతో చేరండని ఆయన పిలుపు నిచ్చారు. మా ప్రభుత్వంలో సాధించిన సంస్కరణాత్మక సామాజిక న్యాయానికి నిజమైన ప్రతినిధిగా ఈ స్మారక చిహ్నం నిలుస్తుందన్నారు.

లక్ష్మినరసమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని డి.కొత్తపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చంటి తల్లి గారైన లక్ష్మినరసమ్మ (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకొని ఆమె

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భ ంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,సర్పంచు బాలీశ్వరరెడ్డి,ఎంపీటీసి పత్తినారాయణ, వైసిపి నాయకులు గణేష్ రెడ్డి, వెంకటరమణ, మురళి, సుబ్బారాయుడు,చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా

అభివృద్ధికి ముందుంటాం : చైర్మన్

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణ ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ముందుంటుందని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా అన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డు పరిధిలో రూ.5 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ముందుగా 24వ వార్డు కౌన్సిలర్ పాణ్యం పార్వతి అతిథులను గౌరవంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో గడపగడప వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధుల చేత వార్డులో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కాంట్రాక్టర్లు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : రక్తదాన శిబిరంలో మాండ్ర శివానందరెడ్డి

వెలుగోడు : ఎన్‌టిఆర్ విగ్ర హానికి నివాళ్లు అర్పించిన నాయకులు

కొత్తపల్లి : అంగన్వాడీలకు మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు

ఆత్మకూరు : ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్‌టిఆర్ : టిడిపి

5వ పేజీ తరువాయి.. ఖలీల్ అహ్మద్‌లు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు జైనాబీ, శ్రీదేవి, నాగార్జున, మాజీ కౌన్సిలర్లు ఎవిఆర్ ప్రసాద్, అజ్మీర్, శివశంకర్ యాదవ్, కృపాకర్, దస్తగిరి, మిద్దె హుస్సేన్, జిల్లెల్ల శ్రీరాములు, నాయకులు ఆలమూరు సాయిరాం, రాయల్, నంద్యాల, గోస్పాడు మండలాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఖలీల్ థియేటర్ ప్రాంగణంలో ఉన్న టిడిపి కార్యాలయంలో ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. **మహానంది :** తెలుగు గంగ కాలువ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల నాయకులు నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఉల్లి మధు, దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాద్ రావు, మాజీ ఎంపిటిసి దస్తగిరి, బిసి విభాగం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, చంద్ర మౌళిశ్వరెడ్డి, కాకర్ల శివ, మాజీ సర్పంచ్ రాముడు, పుల్లయ్య, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** టిడిపి కార్యాలయంలో కోటపాడు ఎం.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నివాళ్లులర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు, టిడిపి నాయకులు బిసి రామనాథరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు కష్ణా నాయక్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మిట్టపల్లి సర్పంచి తులసి రెడ్డి, నాయకులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, యాగంటి పల్లె సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలోని టిడిపి మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు జయరామిరెడ్డి, రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళ్లులర్పించారు. ఎంపీటీసీ రంగ రమేష్, సుభాన్, దానం, రాంపుల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ, అమరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా వెలుగోడులోని రిజర్వాయర్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు అమీర్ హంజా, హిదాయత్ అలీ ఖాన్ మాట్లాడుతూ వెలుగోడు రిజర్వాయర్ కట్టించి చెన్నై వరక తాగునీరు సాగునీరు, పొలాలకు నీళ్ల అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ ఖాన్, మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, రఘు స్వామి రెడ్డి, పాల శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామసుబ్బయ్య, వజీర్, రవి, మజీద్ ఖాన్, నాగ శేఖర్, కులయప్ప, రమణ, గాళ్ళ శివన్న, శివన్న, చంద్ర, లింగమయ్య గౌడు, తెలుగు బుడ్డన్న, బంకు శీను, సరఫరాజ్, రాజా చారి, వాసం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి:** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి,రామసుబ్బయ్య, రామ్మోహన్ యాదవ్, సుంకయ్య, సుదర్శన్ మాట్లాడుతూ తెలుగువాడి కీర్తిని దశ దిశలా చాటిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. చల్లా వీరా,పెద్ద రామాంజి,నాగేంద్ర, మల్లికార్జున, ధనం మధు,బ్యాంకు శీను,రాము,కోదండ, కాంత్ రెడ్డి రాజు,రామిరెడ్డి ,శివ కిశోర్,రామచంద్ర,ప్రసాద్, శ్రీరాములు, కదిరిప్ప తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి శ్రీశైల నియోజవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, సీనియర్ న్యాయవాది గోవిందరెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జట్టి వేణుగోపాల్, కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, పార్టీ మండల కార్యదర్శి ఫకృద్దీన్, టిడిపి నాయకులు నాగ కృష్ణ, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, సుబ్బరాజు, పస్పుల్ మున్నా తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని స్థానిక అల్వాల సత్రం నందు ఎన్టీఆర్ 28వ వర్థంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అల్వాల సత్రంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ల అని పాలన సాగించిన గొప్ప నేత ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, కోనేటమ్మ పల్లె రఘురాంరెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, జయసూర్య, కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్స్,వార్డ్ ఇంచార్జ్ లు,మండల లీడర్స్, టీడీపీ కార్యకర్తలు,అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు, కార్యకర్తలు రామారావు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, గౌరవ సలహాదారులు కాకర్ల తిరుమలేష్ చౌదరి మాట్లాడారు. ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన మహనీయుడు అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పార్టీ శ్రేణులతో కలసి పళ్ళ,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, రాష్ట్ర ముస్లిం నాయకులు జాకిర్ల బేగ్, రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్ గోపాల్, రామ్మూర్తి, నంద్యాల మధు, నియోజకవర్గ వాణిజ్య కమిటీ ఉపాధ్యక్షుడు జావాజీ వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీధర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిమెంట్ నగర్ రాముడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూటం శివ, సిమెంట్ నగర్ వాసు, మల్లిపెద్ది నాగేశ్వర్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్, జగదీష్ జనార్ధన్, కానాల అంజి, సుంకన్న, నాగరాజు, శ్రీపతి నాగరాజు, దూదేకుల దస్తగిరి, బాష తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి : టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివని టిడిపి మండల నాయకులు కర్నాటి వెంకట శివారెడ్డి, మధు సుధన్ రెడ్డి, జెసి. పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న భ్రమరాంబ చెంచు గూడెంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పకులు ఎన్టీఆర్ సేవలు మరువలేనివి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపో వడం సిగ్గుచేటని, అంగన్వాడీ అక్క చెల్లెమ్మలను నట్టేట ముంచాడన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు నాగ శేషులు యాదవ్, మాజీ సర్పంచులు గనమల పుల్లన్న, రాముడు, నాగేశ్వరరావు యాదవ్, శ్రీనివాస నాయక్, పోత నారాయణ, కే కృష్ణారెడ్డి, సోమల రామిరెడ్డి, మల్లెల శంకర్ రెడ్డి, బి శంకర్ రెడ్డి, బ్రహ్మా రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో ప్రమాద బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో నంద్యాల మండలం చాప్రేవుల గ్రామానికి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో బాధితులందరినీ ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. తీవ్ర గాయాలయి నంద్యాల సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను గురువారం సిపిఎం జిల్లా నాయకులు నరసింహ, రతమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్ పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని చనిపోయిన కుటుంబానికి ఎక్స్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికే కాకుండా చనిపోయిన ప్రతి ఒక్కరికి ప్రమాదాలు గురైన వారికి వైయస్సార్ జీవిత బీమా పథకం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ యజమానికి మాత్రమే వైయస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం పేదలు బడుగు బలహీన వర్గాలు ఉపాధి కోసం వెళ్లేవారు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల సర్వజన ఆస్పత్రిలో ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

బెదిరింపులకు దిగితే పతనమే

5వ పేజీ తరువాయి.. పత్రాలు అందజేశారు. సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి, ఉషారాణి, పుష్ప, చండీ దేవి తదితరులు పాల్గొన్నారు. **పాణ్యం :** తమ సమస్యల పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్, అంగన్‌వాడీ యూనియన్ మండల నాయకురాలు వెంకటమ్మ, ధనలక్ష్మి, మరియమ్మ, సుబ్బలక్ష్మి, ఆదిలక్ష్మి, మాబునిస, హైమావతి, సూర్య ప్రభావతి , ప్రభావతి, వెంకటమ్మ, భారతి, విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్ పాల్గొన్నారు. **రుద్రవరం :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజు కొనసాగింది. షోకాజు నోటీసులకు ఆళ్లగడ్డలోని ఐసిడిఎస్ కార్యాల యంలో వివరణ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయ కుమారికి రాతపూర్వంగా షోకాజు నోటీసులకు సమాధానం ఇచ్చారు. అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, మనోజ, లక్ష్మి సుధా మనీ, పద్మ, ఉదయలక్ష్మి, మాధవి, రాజేశ్వరి, నారాయణమ్మ, రాఘవేం ద్రమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్, నాయకులు రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సిడిపిఒ ఉమామహేశ్వరమ్మకు, సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, డివిజన్ కార్యదర్శి జేవి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి రోజా రమణి, సభ్యులు వరలక్ష్మి, మల్లేశ్వరి, మహేశ్వరి, చంద్రకళ, శశికళ, తులసి, పద్మ, సుకన్య, శారదా, లక్ష్మీనారాయణమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, అధ్యక్షు లు రవణమ్మ, కోశాధికారి లక్ష్మీదేవిలు అన్నారు. ఆత్మకూరు తహ సిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 38వ రోజు సమ్మె చేపట్టి, సోకాజ్ నోటీసులకు తమ సమస్యలు పరిష్కరించాలని సంజాయిసి ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారికి ఇచ్చారు. అనంతరం బస్టాండు, గౌడ్ సెంటర్, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల భారత్ బేకరీ సర్కిల్ నందు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ గుల్జార్బి ఎంకే నాగలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీలు అనకొండపాము ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి శేబారాణి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. **నందికొట్కూరు టౌన్ :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులను జారీ చేయడంతో ఈ మేరకు అంగన్వాడీలు సమాధానమును ఎసిడిపిఓ మంగవల్లికి ఐసిడిఎస్ కార్యాలయం నందు అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధ్యక్షు రాలు మదార్ బి మాట్లాడుతూ గత 37 రోజులుగా అంగన్వాడీలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా వివిధ రూపాలలో సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదని నోటీసులకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, అరుణమ్మ ,చంద్రకళ, చెన్నమ్మ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. **పాములపాడులో** అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సంజాయిషీ సిడిపిఓ కార్యాలయం నందు సంజాయిషి నోటీసులను అందజేశారు. అనంతరం నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, రమణమ్మ బాయ్, శ్రీలత, టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. **డోన్ :** అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలపై నిర్బంధం ప్రయోగిస్తే జగన్మోహన్‌రెడ్డి రాబోవు ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి శివరాం, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి, సిఐటియు మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు, యుటిఎఫ్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్‌బాబు, సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్, క్రిష్ణగిరి మండల నాయకులు రామమూర్తి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన, రహమద్బి అన్నారు. గురువారం డోన్ తమశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో సిఐటియు ఆధ్వర్యంలో 38 రోజులుగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ కన్నా రూ.1000 అదనంగా వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, అడుగుతున్న అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం, నోటీసులు ఇవ్వడం, నిర్బంధాలతో బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని సమ్మెను సమరస్యంగా పరిష్కరించాలని లేదా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. సుభద్ర, యశోద, సుహాసిని, మాధవి, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, సుబ్బలక్ష్మి, శ్యామలాదేవి పాల్గొన్నారు.

బేతంచెర్ల : మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు. జి షెభారాణి

ఆత్మకూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న అంగన్వాడీలు

నందికొట్కూరు టౌన్ : నోటీసులకు రిప్లై ఇస్తున్న అంగన్వాడీలు

పాములపాడులో ..

తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధనకు కృషి

5వ పేజీ తరువాయి..జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నంలు అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ ధనుంజయ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో తెలకపల్లి నర్సింహయ్య వర్ధంతి సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో సిపిఎం పార్టీని నిర్మించడం కోసం అనేక కష్టాలను నరసింహయ్య ఎదుర్కొన్నారన్నారు. సిపిఎం కార్యకర్తలంతా నరసింహయ్యని ఆదర్శంగా తీసుకొని పని చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్,వెంకటేశ్వర్లు, గణపతి, సురేంద్ర, పి. సుధాకర్, మహమ్మద్, రవి, రవీంద్ర, మల్లయ్య, నవీన్, బాబు,తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నరసింహయ్య ఆశయాల కోసం పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణంలోని సిపిఎంకార్యాలయం ఆవరణలో నరసింహయ్య వర్ధంతి సభ సిఐటియు పట్టణ కార్యదర్శి టీ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ నరసింహయ్య కర్నూలు జిల్లా కర్నూల్ మండలం గారేపురం గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయునిగా పనిచేసి కమ్యూనిస్టు భావాలను పునికి పుచ్చుకొని కార్మికుల రాజ్యాధికార కోసం అసమానతలు లేని సమాజం కోసం అనేక రైతాంగ ఉద్యమాలు కార్మిక పోరాటాలు దళితుల అణిచివేతకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన దళితులను అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేయడం జరిగిందని, ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బేస్తరాజు, టీ ఓబులేష్, ఎం కర్ణ, జయ రాణి, మహిళా సంఘం రత్నమ్మ, అంగన్వాడి వర్కర్ యూనియన్ నాయకులు మదర్ బి లక్ష్మీదేవి, హరిత, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమాన్ని నిర్మించడంలో నరసింహయ్య కీలకపాత్ర వహించాడని సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వర రావు అన్నారు. పాములపాడు మండలంలోని సిపిఎం కార్యాలయం నందు నరసింహయ్య ఐదో వర్ధంతి సందర్భంగా నరసింహయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి డి సోమన్న, మండల నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ రమణ, బాల యేసు, మధు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచర్ల పట్టణంలో లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయము నందు సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో టి నర్సింహయ్య చిత్రపటానికి సిపిఎం బేతంచెర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి వైవి వెంకటేశ్వర్లు, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు జి .సేబారాణి, ఎస్ సాదిక్ హుస్సేన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి రామాంజనేయులు, జె. శ్రీనివాసలు. సిహెచ్ మద్దిలేటి స్వామి, నాగలక్ష్మి, గుల్జార్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, దస్తగిరి, గోరంట్ల, మద్దిలేటి, గపూర్, వెంకట్ రాముడు, రాజు, మధు, బాష, గోరంట్ల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** నరసింహయ్య వర్ధంతిని బండి ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, సిఐటియు నాయకులు రాజు, నాయకులు సుబ్బరాయుడు, దశరథులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో నరసింహయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

పాములపాడు : మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నందికొట్కూరు టౌన్ : మాట్లాడుతున్న ఎం నాగేశ్వరావు

బేతంచెర్ల : నరసింహయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

బండి ఆత్మకూర్ : నరసింహయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల
O.S. NO.721/2022
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నంద్యాల రిప్రెజెంటెడ్ బై ఇట్స్ ఆథరైజెడ్ ఆఫీసర్
.... వాది
వర్సెస్
1. షేక్ మెహమ్మద్ వయసు 51 సం. తండ్రి అహమద్ సాహెబ్,H.No.7/82,-2D-2, నడిగడ్డ ఏరియా, నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా. Ph.9640169973.
2. షేక్ ఆసియా వయసు 46 సం. భర్త షేక్ మెహమ్మద్, H.No.7/82,-2D-2, నడిగడ్డ ఏరియా, నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా. Ph.9640169973.
.... ప్రతివాదులు
ప్రతివాదులుకు దావా సమన్లు
వాది, ప్రతివాదులైన మీ నుండి దావా ఆయకము బాకీ మొత్తం 2,26,562/- రాగోరి పై దావా దాఖలు చేసినాడు. ప్రతివాదులైన మీకు ఎలాంటి అక్షేపణలు ఉన్నను స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, పై కోర్టులో 30-1-2024 తేదీన ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ : 30-1-2024
ఇట్లు
తాళంకి వెంకట ప్రసాద్
బి కాం.బి ఎల్.
అడ్వకేట్. సంజీవ నగర్,
నంద్యాల.
సెల్ : 9866367559